వెంగళరావునగర్ కాలనీ నలంద పాఠశాల పక్కన వివాదాల్లో ఉన్న ఖాళీ స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి కార్పొరేటర్ దేదీప్య విజయ్ పరిశీలించారు. ఈ ఖాళీ స్థలం జీహెచ్ఎంసీకి చెందిన పార్క్ స్థలమని, అధికారులు రికార్డ్స్ పరిశీలించి ఇక్కడ జీహెచ్ఎంసీకి సంబంధించిన బోర్డును ఏర్పాటు చేయాలని, ఆక్రమణలను తొలగించాలని కార్పొరేటర్ దేదీప్య ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో హైడ్రా ఏఈ సుజిత్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. *– వెంగళరావునగర్, అక్టోబర్ 28*

డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించండి.!

కలెక్టరేట్‌లో..

ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తుల వెల్లువ

సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): డబుల్ బెడ్రూమ్ ఇండ్లను తమకు కేటాయించాలని కోరుతూ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చాయి. మొత్తం 268 దరఖాస్తులు రాగా.. అందులో 218 దరఖాస్తులు ఇండ్లకు సంబంధించినవే ఉండటం గమనార్హం. ఇప్పటికే డబుల్ బెడ్రూమ్‌లో లబ్ధిదారులను కాదనీ.. తమకు వద్దని చెబుతున్నా మూసీ బాధితులకు బలవంతంగా కేటాయిస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు వస్తుందని ఎదురుచూస్తున్నాం.. అధికారులు ఇప్పుడు ఇండ్లను కేటాయించడం కుదరదంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు కేటాయించాలని కోరుతూ అధికారులకు దరఖాస్తులను అందజేశారు. డబుల్ బెడ్రూమ్‌ల కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత గృహ నిర్మాణ శాఖకు పంపించి పరిశీలించాలని అదనపు కలెక్టర్ కదిరవన్ అధికారులను ఆదేశించారు.

జీహెచ్ఎంసీలో 181 ఫిర్యాదుల స్వీకరణ

సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 88 విన్నపాలు రాగా.. అందులో అత్యధికంగా హౌసింగ్/ లేక్స్ విభాగానికి 43, టౌన్‌ప్లానింగ్ 23, ట్యాక్స్ సెక్షన్ 8, ఈఎన్‌సీ మూడు, ఎల్‌డబ్ల్యూఎస్, ఎఫ్ఏ శానిటేషన్ విభాగాలకు సంబంధించి రెండు చొప్పున, సీఎం అండ్ హెచ్ఓ, ఎలక్ట్రికల్, ఎస్టేట్, వెటర్నరీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి. ఇక ఆరు జోన్ల పరిధిలో 89 అర్జీలను అధికారులు స్వీకరించారు. కూకట్‌పల్లిలో 42, శేరిలింగంపల్లిలో 16, సికింద్రాబాద్‌లో 14, ఎల్బీనగర్‌లో 9, చార్మినార్‌లో ఆరు, ఖైరతాబాద్‌లో రెండు ఫిర్యాదులు అందాయి. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా నాలుగు విన్నపాలు రాగా.. సంబంధిత అధికారులకు పంపించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలను లిఖిత పూర్వకంగా తెలిపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, యాదగిరి రావు, చంద్రకాంత్‌రెడ్డి, పంకజ, సత్యనారాయణ, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ గంగాధర్, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్ ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పెట్రోల్ పోసుకొని నిరసన

అనధికారిక నిర్మాణాల నియంత్రణలో జీహెచ్ఎంసీ విఫలం చెందిందని, టౌన్‌ప్లానింగ్‌లో కొందరు అధికారుల తీరుతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు పెరిగాయంటూ అర్జీదారులు గడిచిన కొంతకాలంగా ప్రజావాణి వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రాంనగర్ వాసి తగరం అనిల్‌కుమార్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసన వ్యక్తం చేశాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అనిల్‌కుమార్‌ను వెంటనే అక్కడున్న విజిలెన్స్ విభాగం అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది అదుపులోకి తీసుకొని వాటర్ బాటిళ్ల నీటిని చల్లి రక్షించారు.

జీఎచ్ఎంసీలో..

అసలేం జరిగింది.!

జీహెచ్ఎంసీ సర్కిల్-15 పరిధిలోని రాంనగర్ ఇండస్ట్రీయల్ కాలనీ ఇంటి నం. 1-9-19లో బీఆర్ సుభాష్‌బాబు అనే నిర్మాణదారు ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు. ప్రతి అంగుళం చట్ట విరుద్ధంగా, నియమ నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేపడుతున్నాడని, ఈ పనులు నిలిపివేయాలని సుభాష్‌బాబుపై అనిల్‌కుమార్ ఫిర్యాదు చేస్తూ వచ్చాడు. నిర్మాణం చేపడుతున్న 430 గజాల భూమిలో తమ తల్లికి సంబంధించిన వాటా ఇవ్వకుండానే నిర్మాణం చేపడుతున్నాడని, ఆస్తి పంపకాల అంశాన్ని కాకుండా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అనిల్‌కుమార్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

బ్లేడ్‌తో భార్య దాడి.. భర్తకు గాయాలు

వెంగళరావునగర్, అక్టోబర్ 28: ఫోన్‌లో గంటల తరబడి మాట్లాడటంతో నిలదీసిన భర్తపై భార్య బ్లేడ్‌తో దాడి చేసి గాయపరిచింది. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బల్కంపేటకు చెందిన చెదల శివ, విజయకు 23 ఏండ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. అయితే, ఇటీవల విజయ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతున్నట్టు శివ గుర్తించాడు. ఈ నెల 26వ తేదీ రాత్రి భర్త ఇంట్లో ఉండగానే.. విజయ ఎక్కువ సమయం ఫోన్ మాట్లాడడం చూసి నిలదీశాడు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో షేవింగ్ బ్లేడ్‌తో భర్తపై విజయ దాడి చేసింది. తీవ్ర రక్తస్రావం జరగడంతో స్థానికులు బాధితుడిని దవాఖానకు తరలించారు. ఆదివారం బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ట్రాలీ కింద నలిగి డ్రైవర్ దుర్మరణం

సురేశ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

దుండిగల్, అక్టోబర్ 28: మున్సిపాలిటీ చెత్తసేకరణ ట్రాక్టర్ ట్రాలీ కింద నలిగి డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన సురేశ్(45), ప్రశాంతి దంపతులు. బతుకుదెరువు కోసం మూడేండ్ల కిందట నగరానికి వలసొచ్చి, నిజాంపేట పరిధిలోని ప్రగతినగర్‌లో ఉన్న గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుధీర్‌రెడ్డి ఇంటి వద్ద ఉంటున్నారు. సురేశ్ నిజాంపేట కార్పొరేషన్‌లో చెత్త సేకరణ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం తెల్లవారు జామున విధుల్లోకి వెళ్లిన సురేశ్.. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో సేకరించిన చెత్తను ట్రాక్టర్‌లో నింపుకొని డంపింగ్ యార్డుకు బయలుదేరాడు. అంబేద్కర్‌నగర్ బస్తీ వద్ద ట్రాక్టర్‌ను ఆపి, ట్రాలీ జాకీ (లిఫ్ట్)ని పైకిలేపి, టూల్‌బాక్స్ వద్ద ఉన్న అట్ట పెట్టెలను బయటకు తీస్తున్నాడు. ఒక్కసారిగా జాకీ కిందకు దిగడంతో ట్రాలీ రాడ్ సురేశ్ తలపైపడి.. తల మధ్యలో ఇరుక్కుపోయింది. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో సురేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ప్రశాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలానగర్‌లో లేత్ మిషన్ ఆపరేటర్ హత్య

బాలానగర్, అక్టోబర్ 28 : లేత్ మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఓ యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేశారు. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ (21) రెండేండ్ల కిందట నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్‌లోని రంగారెడ్డి నగర్ పంచశీల కాలనీలో తండ్రితో పాటు ఉంటున్నాడు. స్థానికంగా లేత్ మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా.. సోమవారం తెల్లవారుజాము 4 గంటల సమయంలో నిర్మానుష్య ప్రదేశంలో ఓ యువకుడి మృతదేహం పడి ఉన్నదని 100 డయల్ ద్వారా బాలానగర్ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఎస్సై రాంనారాయణ్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. మృతికి గల కారణాలను తెలుసుకుంటున్నామని, కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

FEDERAL BANK
YOUR PERFECT BANKING PARTNER

LCRD/హైదరాబాద్ డివిజన్: ఇ.నం. 8-3-903/10, ప్లాట్ నం. 20, 4వ అంతస్తు, GVR లెజెండ్, నాగార్జున నగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073, టెలి: 040-41923008, 41923008. ఇ-మెయిల్ : hydlcrd@federalbank.co.in/CIN:L65191KL1931PLC000368

LCRDHYD/SBD/SN - 52/SAS/2024-25 — 25 అక్టోబర్, 2024

ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇక మీదట రూల్స్‌గా పరిగణించబడతాయి)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట చట్టంగా పరిగణించబడును) క్రింద జారీ చేయబడిన స్థిరాస్తి యొక్క విక్రయం కొరకు ప్రకటన. దిగువ వివరించిన స్థిరాస్తిని ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటర్) భౌతిక స్వాధీనం చేసుకొని తద్వారా తదుపరి వడ్డీ & ఖర్చులు/ఛార్జీలతో ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారు బకాయిల అమలు కోసం 29 నవంబర్ 2024న "ఏది ఎక్కడ ఎలా ఉందో ఆ విధంగా" "మరియు అక్కడ ఏమున్నదో ఆ ప్రకారంగా ప్రాతిపదికన" మరియు "ఏదైనా ఉంది" మరియు "రికోర్స్ లేకుండా" విక్రయించబడుతుంది. ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖా/ఛార్జ్ చేసినట్లు సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

	రుణఖాతా	బకాయిలు	వడ్డీ రేటు
1	ఫెడరల్ NRI హౌసింగ్ (HLE) లోన్-13957300072 63	05.10.2024 నాటికి రూ. 1,26,55,645.75	05.10.2024 నుండి నెలవారీ వడ్డీ @ 9.80% p.a
2	ఫెడరల్ పెర్సనల్ అసెట్ గార్డ్ (HLE) లోన్-13957600003954	26.09.2024 నాటికి రూ. 2,72,493	29.09.2024 నుండి నెలవారీ వడ్డీ @ 11.25% p.a

1) శ్రీ/శ్రీమతి సయ్యద్ అబ్దుల్ సమద్ సయ్యద్ @ అబ్దుల్ సమద్ సయ్యద్ తండ్రి సయ్యద్ అబ్దుల్ రజాక్, ఇం.నం. 1-1-128/1, ప్లాట్ నం.6, బన్సీలాల్ నగర్, బుద్వేల్, రాజేంద్రనగర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ- 500030.
2. శ్రీ/శ్రీమతి సయ్యద్ అబ్దుల్ మజిద్ తండ్రి శ్రీ సయ్యద్ అబ్దుల్ రజాక్, ఇం.నం. 20-4-560/2, మహబూబ్ చౌక్, ఖిల్వత్, హైదరాబాద్, తెలంగాణ - 500002.
3. శ్రీ/శ్రీమతి తహ యాస్మిన్ భర్త శ్రీ అష్టలుద్దిన్ సర్వాని నివాసం ఇం.ంన. 1-1-128/1, బన్సీలాల్ నగర్, బుద్వేల్, రాజేంద్రనగర్, రంగారెడ్డి, తెలంగాణ- 500030. ఆస్తి విక్రయించబడని రిజర్వు ధర రూ. 2,27,00,000/- (రూపాయలు రెండు కోట్ల ఇరవై ఏడు లక్షలు మాత్రమే) మరియు బయానా మొత్తం రూ. 22,70,000 (ఇరవై రెండు లక్షల డబ్బై వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరణ

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం క్రింద ఉన్న హైదర్షాకోట్ గ్రామం మరియు జి.పి. యొక్క సర్వే నం. 11/5 లో గల ప్లాట్ నం. 12/భాగం మరియు 13/భాగం పై భూమి వర్తమానం మరియు భవిష్యత్ రెండూ అనుబంధించబడిన దేనికైనా అన్ని ప్లాంట్ మరియు మెషినరీ భూమికి జోడించబడిన లేదా శాశ్వతంగా బిగించబడిన మరియు అన్ని భవనాలు మరియు నిర్మాణాలతో పాటు మొత్తం బిల్టప్ ఏరియా 4884 చ.అ (ప్లింత్ ఏరియా 1550 చ. అ(RCC)తో) 1628 చ.అ రెండవ అంతస్తు బిల్టప్ ఏరియా, 1628 చ.అ. మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 1628 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియాతో 167.20 చ.మీ.కు సమానమైన, 200 చ.గజాల మొత్తం విస్తీర్ణపు ఇంటి నం. 7-31/12 (PTIN నం. 1260301413) ఉన్న భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు ప్లాట్ నం. 13 భాగం, పడమర: ప్లాట్ నం. 12 భాగం, ఉత్తరం: 20 అ. వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం. 10 మరియు 11 భాగం మరియు ప్రస్తుత సరిహద్దు తూర్పు: పొరుగువారి ఇల్లు. పడమర: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: 20అ. వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇల్లు. అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://www.federalbank.co.in/web/guest/tender-noticeలో అందించిన లింక్‌ని చూడండి.

తేది: 25 అక్టోబర్ 2024
ప్రదేశం: హైదరాబాద్

(SARFAESI యాక్ట్ క్రింద అధీకృత అధికారి)
ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్

లక్ష్మీనర్సింహా కాలనీలో విషాదం



ఒకే కాలనీలో.. ఐదుగురి మృతి

ఆందోళనలో మున్సిపాలిటీ ప్రజలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 28: ఒకే కాలనీకి చెందిన ఐదుగురు.. ఒకేరోజు వివిధ కారణాలతో మృతి చెందారు. దీంతో పోచారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనర్సింహా కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాలనీకి చెందిన ఎట్టయ్య (65), చెంచల శ్రీనివాస్(50), తులసీరాం నాయక్(50) ఆదివారం మరణించగా, దీపక్ (55), పరమేశ్(35) సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఎట్టయ్య, తులసీరాం నాయక్ అనారోగ్యంతో, చెంచల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందాడు. దీపక్, పరమేశ్ ముంబై హైవే పై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. వివిధ కారణాలతో కాలనీకి చెందిన ఐదుగురు ఒకేరోజు మృతి చెందారు. దీంతో ఆ కాలనీ శోకసంద్రంలో మునిగింది.

ఐ ఫోన్ అమ్ముతామంటూ మోసం..

వెంగళరావునగర్, అక్టోబర్ 28: ఐ ఫోన్ అమ్ముతామంటూ రూ.28 వేలు తీసుకుని ఉడాయించారు ఆ మోసగాళ్లు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన షేక్ రెహ్మాన్ ఈ నెల 26న ఓఎల్ఎక్స్‌లో వచ్చిన ప్రకటన చూసి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రకటనలో ఐ ఫోన్‌ను రూ.28 వేలకు అమ్మకానికి పెట్టారు. ఓఎల్ఎక్స్ ప్రకటనతో విక్రయదారుడు మణికంఠకు రెహ్మాన్ ఫోన్ చేశాడు. ఐ ఫోన్ తనదేనని.. తన సోదరుడు హరీశ్‌కు ఐ ఫోన్ ఇచ్చి పంపుతానని.. డబ్బు అతడికి చెల్లించాలని చెప్పాడు. జవహర్‌నగర్‌లోని బాధితుడి షాప్ వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చి ఐ ఫోన్ చూపించారు. ఐ ఫోన్ నచ్చడంతో షేక్ రెహ్మాన్ వారికి రూ.20 వేలు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేశాడు. మిగితా రూ.8 వేలు నగదు ఇచ్చాడు. తాము సెల్ ఫోన్ బాక్స్, కేబుల్ తేవడం మర్చిపోయామని, వెంట వస్తే ఫోన్ కేబుల్ కూడా ఇస్తామని చెప్పారు. దీంతో ద్విచక్ర వాహనంపై ఆ ఇద్దరూ ముందు వెళ్తుండగా.. షేక్ రెహ్మాన్ వారిని అనుసరించాడు. దారి మధ్యలో మస్కా కొట్టి వారిద్దరూ పరారయ్యారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగర ఎక్సైజ్ యూనిట్ ఆధ్వర్యంలో..

రూ.2.78 కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి దహనం

సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ఎక్సైజ్ యూనిట్‌లోని మూడు ఆబ్కారీ ఠాణాల పరిధిలో పట్టుబడిన రూ.2.78 కోట్ల విలువ చేసే డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలను ఆబ్కారీ అధికారులు సోమవారం దహనం చేశారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్ కథనం ప్రకారం.. అమీర్‌పేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన 27 కేసులు, చార్మినార్ స్టేషన్ పరిధిలో 13 కేసులు, గోల్కొండ స్టేషన్ పరిధిలో 39 కేసుల చొప్పున.. మొత్తం మూడు ఠాణాల్లో నమోదైన 79 కేసుల్లో రూ.34 లక్షల విలువైన 135.8 కిలోల గంజాయి, రూ.96.95 లక్షల విలువ చేసే పాపిష్ట, రూ.21 లక్షల విలువ చేసే ఎండీఎంఏ డ్రగ్, రూ.62 లక్షల విలువ చేసే ఎల్ఎస్‌డీ బ్లాట్స్, రూ.15 లక్షల విలువ చేసే చరస్, రూ.1.10 లక్షలు విలువైన కొకైన్, రూ.98 లక్షలు విలువ చేసే అల్ప్రాజోలం, రూ.70 వేల ఎస్టసి పిల్స్ తదితర మత్తు పదార్థాలను దహనం చేశారు.

చదివింది బీటెక్.. చేస్తుంది డ్రగ్స్ వ్యాపారం

వనస్థలిపురంలో యువకుడి అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): బీటెక్ పూర్తిచేసి, సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలు నేర్చుకునేందుకు నగరానికి వచ్చిన ఓ యువకుడు డ్రగ్స్ వ్యాపారం చేస్తూ ఆబ్కారీ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ సంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం.. నెల్లూరుకు చెందిన ఓ యువకుడు బీటెక్ పూర్తి చేశాడు. సాఫ్ట్‌వేర్ స్కిల్స్ నేర్చుకునేందుకు నగరానికి వచ్చి.. జేఎన్‌టీయూలో చేరాడు. డ్రగ్స్‌కు అలవాటు పడిన ఆ యువకుడు మత్తు పదార్థాలు కొనేందుకు డబ్బు లేకపోవడంతో డ్రగ్స్ వ్యాపారాన్నే ఎంచుకున్నాడు. నెల్లూరుకు చెందిన జాన్ వద్ద రూ.2,500కు ఒక గ్రాము చొప్పున ఎండీఎంఏ డ్రగ్‌ను కొనుగోలు చేసి, నగరంలో రూ.5,000కు ఒక గ్రాము చొప్పున విక్రయిస్తున్నాడు. వనస్థలిపురంలోని సుష్మా థియేటర్ పరిసరాల్లో డ్రగ్స్ విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ పోలీసులు తనిఖీలు చేపట్టి, ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 7 గ్రాముల ఎండీఎంఏ లభించడంతో అరెస్టు చేసి, తదుపరి విచారణ కోసం కేసును హయత్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

పటాకుల వ్యాపారులు.. భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): అబిడ్స్ బొగ్గులకుంటలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించిన క్రాకర్స్ దుకాణ ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన క్రాకర్స్ దుకాణాన్ని, ఆ పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్‌ను పరిశీలించి.. ప్రమాదానికి గల కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంతో పూర్తిగా కాలిపోయిన దుకాణం పరిసరాలను పరిశీలించారు. దుకాణం లోపలి భాగం ఏ మేరకు దెబ్బతిన్నది.? పరిశీలించారు. అగ్ని ప్రమాదం జరిగిన దుకాణానికి అనుమతులు లేవని, సమీపంలో ఉన్న బహిరంగ ప్రదేశంలో దీపావళి సందర్భంగా తాత్కాలిక క్రాకర్స్ దుకాణం ఏర్పాటు కోసం అనుమతులు పొంది, ఇక్కడ షట్టర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అమ్మకాలు చేపట్టారని స్థానిక అధికారులు హైడ్రా కమిషనర్‌కు వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్: 10 సం॥ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-335089

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkatshwarloo, M.A. English. 9502699896. NT-334836

INSURANCE

★Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826. NT-338861

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ, 16/11 కామాఖ్య, 25/11 రామేశ్వరం బస్సు, 11/12 కర్ణాటక, 21/2 కాశీ యాత్ర @ 9908844377. NT-336740

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్సెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

PLOT FOR SALE

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఔట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339360

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollapahad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541

WANTED

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339359

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

CHANGE OF NAME

★I, YEDDANAPALLI NAGA JYOTHI RAJ, W/o. Yeddanapalli Raj Kumar, R/o. H.No. 2-20-6/405, Swathi Sai Classic, Adarsh Nagar, Chilka Nagar Road, Uppal-500 039, have Changed My Name to YEDDANAPALLI JYOTHI RAJ for all purposes. NT-12264

★SAI BHARATH MODUKURU, R/o. 8-7-105/1, Plot No. 23 & 24, Sri Balaji Enclave, Old Bowenpally, Secunderabad. It is to inform that My Son Master DHRUVATEJA AUMAUJAYA SRIRUSHI MODUKURU, Aged 3 years, shall henceforth be known as DHRUV MODUKURU. Hence, this publication. NT-1993

★I, SHOBHA CHILUKARAJU, R/o. 11-8-205/1, P.No. 55, 1st Floor, Kranthi Nagar Colony, Road No. 6, Saroornagar, K.V.Rangareddy, TG-35. Changed My Name as VATTIKOTI LAXMI SHOBHA, W/o. Vattikoti Bhaskar. NT-339104

CHANGE OF NAME

★I, GURIJALA LAXMI, W/o. Gurijala Madanaiah, R/o. C-302, Honer Aquantis, Tellapur Road, Gopanpally, K.V. Ranga Reddy, T.S. My Name was Recorded as GURIJALA LAXMI (Old Name) in all the relevant Documents. Now I have Changed My Name as GURIJALA LAKSHMI (New Name). NT-339368

★I, GURIJALA MADHUNAIAH, S/o. Mallaiah Gurijala, R/o. C-302, Honer Aquantis, Tellapur Road, Gopanpally, K.V. Rangareddy, T.S. My Name was Recorded as